01ATP05F_01ATP05F.qxd 05-05-2026 PM 10:23 Page 1

రోడ్లేసి మీ ఊరికి వచ్చా..!!

- ప్లేస్ మీరు చెప్పినా... నేను చెప్పినా కూటమి అభివృద్ధిపై చర్చకు రెడీ..... - వైసీపీకి మంత్రి సవిత సవాల్. - పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుపై మంత్రి సవిత హర్షం. - సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు. - మారనున్న సత్యసాయి జిల్లా రూపురేఖలు : మంత్రి సవిత - పాల్గొన్న కలెక్టర్ శ్యాంప్రసాద్.

గోరంట్ల మే 05 సీమ వార్త.

రహదారులు లేని గ్రామాలకు రోడ్లు వేస్తున్నాం... రహదారులే అభివృద్ధికి రాచమార్గాలు.. బూచేపల్లికి రోడ్డు వేసిన తరవాతే వస్తానని చెప్పాను...ఈరోజు చేసి చూపించాను...గత పాలకులు మీటరు రోడ్డు కూడా వేయలేదు... కూటమి ప్రభుత్వం ఏర్పడిన చేసిన అభివృద్ధిపై నేను చర్చకు ఛాలెంజ్ చేస్తున్నాను... ప్లేస్ మీరు డిసైడ్ చేసినా... నేను డిసైడ్ చేసినా చర్చకు సిద్ధం.., అని వైసీపీ నాయకులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. అయిదేళ్ల పాలనలో జగన్ రెడ్డి చేసేందేమీ లేదని, ఆయనదంతా చోరీ క్రెడిట్ అని , తమది అభివృద్ధి క్రెడిట్ అని అన్నారు. ఆయన చోరీ క్రెడిట్ ను చోరీ చేయాల్సిన దౌర్భాగ్యస్థితిలో ఎవరూ లేరన్నారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం రూ.60 లక్షలతో కరావులపల్లి నుంచి కరావులపల్లి తండా వరకు నిర్మించిన బీటీ రోడ్డు, రూ.2.47 కోట్లతో బూచేపల్లి నుంచి కొత్తపల్లి వరకు నిర్మించిన బీటీ రోడ్డును జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కలిసి మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో రహదారుల నిర్మాణాలకు, అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రోడ్లేలేని గ్రామాలకు బీటీ, సీసీ రహదారులు నిర్మిస్తున్నారన్నారు. రోడ్లతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రోడ్డేసి మీ ఊరికి వచ్చా...గత ఎన్నికల్లో తమ గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని ఆనాడు బూచేపల్లి గ్రామస్తులు తన దృష్టి తీసుకొచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఆనాడే తాను చెప్పానని, రోడ్డేసిన తరవాత బూచేపల్లికి వస్తాయని స్పష్టం చేశానని మంత్రి సవిత తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ రూ.2.50 కోట్లతో బూచేపల్లికి బీటీ రోడ్డు నిర్మించామన్నారు. బూచేపల్లి పంచాయతీలో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గత ఎన్నికల్లో తాను అత్యధిక మెజార్టీతో గెలుపొందడానికి బూచేపల్లి గ్రామస్తులు సహకార మందించారన్నారు. వారి రుణం తీర్చుకోలేనిదాని, బూచేపల్లి అభివృద్ధి శాయశక్తులా కృషి చేస్తానని మంత్రి సవిత తెలిపారు. అభివృద్ధిపై చర్చకు రండి...కూటమి ప్రభుత్వం ఏర్పడిన 23 నెలల కాలంలో ఎంతో అభివృద్ధి చేశామని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ నియోజక వర్గంపైగాని, పులివెందుల, ధర్మవరంలో అభివృద్ధి గురించిగాని తాను చర్చకు సిద్ధమని, వైసీపీ నాయకులు ముందుకు రావాలన్నారు. ప్లేస్ వారికి చెప్పమంటారా... తనకే చెప్పమంటారా...? అంటూ మంత్రి సవిత ఛాలెంజ్ చేశారు. గతంలో వలస పక్షుల పాలనలో పెనుకొండ నియోజక వర్గంలో అభివృద్ధి జాడలేదన్నారు. మీటరు రోడ్డు కూడా వేయలేదన్నారు.జగన్ చోరీ క్రెడిట్ మాకు అక్కర్లేదు...అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, అయిదేళ్ల పాలనలో రాష్ట్రానికి జగన్ రెడ్డి చేసిందేమీ లేదని మండిపడ్డారు. చివరికి పెట్టుదారులను కూడా వదల్లేదని, వారిని కూడా బెదిరింపులకు పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలను తరిమేసిన ఘనత జగన్ రెడ్డిదేనన్నారు. రాష్ట్రానికి ఒక కొత్త పరిశ్రమ తీసుకొచ్చారా... ఒక సాగునీటి కాలువ కూడా పూర్తి చేశారా..? అని నిలదీశారు. జగన్ ఏమి చేశారని, క్రెడిట్ చోరీకి పాల్పడడానికి అని ప్రశ్నించారు. జగన్ రెడ్డిది అంతా చోరీ క్రెడిట్ ననే, ఆ క్రెడిట్ తమకు అక్కర్లేదని అన్నారు. ఆయన హయాంలో ఏయే ఒప్పందాలు జరిగాయో..? వివరించాలని మంత్రి నారా లోకేశ్ మిగతా 4 లో...

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 06 మే 2026 పేజీలు : 04



వైసిపి హయాంలో ఆగిపోయిన పుట్టపర్తి సమగ్ర తాగునీటి ప్రాజెక్టుకు మళ్ళీ జీవం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృషితో పుట్టపర్తికి 136 కోట్లతో సమగ్ర త్రాగునీటి ప్రాజెక్టు మంజూరు త్వరలో త్రాగునీటి పనులు ప్రారంభించనున్న జిందాల్ కంపెనీ

పుట్టపర్తి టౌన్, మే 05, ప్రభాతవా ర్త

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల దాహార్తి తీర్చేందుకు కీలకమైన సమగ్ర త్రాగునీటి ప్రాజెక్టుకు పునర్జీవం లభించింది. గతంలో 20172018 లో అప్పటి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృషితో రూ.100 కోట్లతో మంజూరైన ప్రాజెక్టు పనులు ప్రారంభమై మధ్యలోనే నిలిచిపోయిన ఈ ప్రాజెక్టును మళ్లీ ప్రారంభించేలా పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి కృషి ఫలించింది. ఈ త్రాగునీటి ప్రాజెక్టు పనులను కొత్తచెరువు నాగలకట్ట సమీపంలోని బుక్కపట్నం చెరువు ప్రాంతంలో అప్పటి మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా పుట్టపర్తి ప్రాంతంలోని సుమారు 10 వేల మందికి ఇంటింటికి త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో (తి॥తీ) ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ (ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు) సహకారంతో అప్పటి టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక సహకారంతో రూ 100 కోట్ల సమగ్ర త్రాగునీటి పథకం మంజూర అయింది. ఈ ప్రాజెక్టు ద్వారా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాంతాల్లోని ప్రజలకు సుమారు 7 ఓవర్ హెడ్ ట్యాంకులు, 90 లక్షల లీటర్లు సామర్థం కలిగిన ఒక భారీ నీటి సంపు నిర్మాణం చేసేలా సుమారు 15 కిలోమీటర్లు పైపులైను ద్వారా నీటి సరఫరా చేపట్టేలా ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. వైసిపి నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన సమగ్ర త్రాగునీటి పథకం 2014 నుంచి 2019 మధ్య కొనసాగిన టీడీపీ ప్రభుత్వంలో ఈ ప్రాజెక్ట్ 2017 18 లో మంజూరైన ఈ ప్రాజెక్టు పనులు కొంతవరకు కొనసాగాయి. ఆ తర్వాత ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాజెక్టును పనులు చేపట్టకుండా మధ్యలోనే గాలికి వదిలేశారు. దీని ఫలితంగా ప్రజలకు త్రాగునీటి సమస్య మరింత తీవ్రంగా మారింది. దీనికి తోడు మంజూరైన 100 కోట్లలో 82 కోట్లు పనులు చేయకపోవడంతో ఆ మిగతా 3 లో...

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

గుత్తిలో జిల్లా కలెక్టర్ ఆనంద్ సుడిగాలి పర్యటన

- ఆర్టీసి ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించాలి - ప్రభుత్వ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలి - బాల్యవివాహాలను నిరోధించాలి

ఆర్టీసి అధికారులతో కలెక్టర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, మే 5 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పలు కార్యక్రమాలకు హాజరవడంతో పాటు పలు తనిఖీలు చేశారు. చిరు వ్యాపారస్తులతో సంభాషించారు, గుత్తి ఆర్టీసి బస్టాండ్‌ను ఆధునీకరిస్తున్న నేపథ్యంలో ఆయన బస్టాండును పరిశీలించారు 6 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్లాటు ఫారంల నిర్మాణం, తాత్కాలిక ప్లాట్‌ఫారముల ఏర్పాటు గురించి ఆర్టీసి రీజనల్ మేనేజర్ లక్ష్మి ద్వారా అడిగి తెలుసుకున్నారు. పలువురు దుకాణదారులు కలెక్టర్‌తో తమను 9 నెలలు ముందుగానే ఖాళీ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ హితవు మిగతా 4 లో...

ఆర్థిక నేరాలకు అడ్డాగా మారుతున్న కళ్యాణదుర్గం..?

వరుస ఘటనలతో ప్రజల్లో ఆందోళన

కళ్యాణదుర్గం, మే 5 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలో వెనుకబడిన, కరువు ప్రభావిత ప్రాంతంగా పేరుగాంచిన కళ్యాణదుర్గం ఇటీవల కాలంలో వెలుగుచూస్తున్న ఆర్థిక నేరాలు, అక్రమాల కారణంగా మరోసారి చర్చనీయాంశంగా మారుతోంది. ఒకప్పుడు ప్రశాంతతకు ప్రతీకగా భావించిన ఈ ప్రాంతం పేరు వరుస ఆర్థిక అక్రమాల కారణంగా ప్రతికూల ప్రచారంలో నిలుస్తోందనే అభిప్రాయాలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ స్టాంపుల వ్యవహారం కళ్యాణదుర్గం కేంద్రంగా సాగినట్లు విచారణలో బయటపడిన విషయం తెలిసిందే. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ సహాయంతో స్టాంపులలో అంకెల మార్పులు చేసి నకిలీ పత్రాలు తయారు చేసిన ఘటన అప్పట్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. ఆ ఘటన మరపకముందే, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన బ్యాంకు ఖాతాలో భారీ విదేశీ నిధులు ఉన్నట్లు చూపిస్తూ నకిలీ బ్యాంకు పత్రాలు, రబ్బర్ స్టాంపులు, రిజర్వ్ బ్యాంక్ లేఖలను తయారు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు అరెస్టు చేసిన విషయం అప్పట్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం ఆ కేసు విచారణ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, తాజాగా ఆన్‌లైన్ క్రికెట్ మిగతా 3 లో...

నేడు వీరభద్రస్వామి ఆలయం హుండీ లెక్కింపు

లేపాక్షి, మే 5 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయం హుండీ లెక్కింపు బుధవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ నరసింహామూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అధికారులు, సిబ్బందితో పాటు గ్రామస్తులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఈఓ కోరారు.

పాలీసెట్‌లో గ్లోబల్ ఐకాన్ విద్యార్థిని రీతి ప్రభంజనం

- జిల్లా టాపర్‌ను అందించి రికార్డు సృష్టించిన గ్లోబల్ ఐకాన్

చిలమత్తూరు, మే 5 ప్రభాతవార్త

పాలీసెట్‌లో జిల్లా టాపర్‌గా నిలిచిన రీతి

ఆంధ్రప్రదేశ్ పాలీసెట్‌లో గ్లోబల్ ఐకాన్ విద్యార్థిని రీతి అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా టాపర్‌గా నిలిచింది. మొత్తం 120 మార్కుల్లో 106 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంక్‌తో పాటు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్‌ను దక్కించుకుంది. పరిగి మండలానికి చెందిన రీతి గ్లోబల్ ఐకాన్ సంస్థలో శిక్షణ పొందుతూ ఈ ఘనత సాధించడం విశేషం. ఆమె ప్రతిభపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా చిలమత్తూరు మండలానికి చెందిన గ్లోబల్ ఐకాన్ సంస్థ నిర్వాహకులు నాగేంద్ర, మోహన్‌కృష్ణ అందిస్తున్న నాణ్యమైన కోచింగ్‌తో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ వెలికితీసి వారికి మంచి భవిష్యత్తు అందిస్తున్నారని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

యువత ఆన్లైన్ బెట్టింగ్ కు దూరంగా ఉండండి-ఎస్పై నాగ మధు

కనేకల్లు మే 0 5 ప్రభాతవార్త

ఆన్లైన్ బెట్టింగ్ డబ్బు సెల్ ఫోన్ ఏటీఎం స్వాధీనం చూపుతున్న పోలీసులు

యువత ఆన్లైన్ బెట్టింగులు కు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కు దూరంగా ఉండాలని యువతకు ఎస్పై నాగ మధు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పై నాగమధుడు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ ముఠాను గ్యాంగ్ లో పది మంది అరెస్ట్ వారి ఎస్పీ జగదీష్ వద్ద డబ్బు బ్యాంకు ఖాతా పుస్తకాలు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని విలేకరుల సమావేశం నిర్వహించారు అన్నారు. నిందితుల్లో కళ్యాణదుర్గం తో పాటు ఏపీ, కర్ణాటక, తెలంగాణకు చెందిన వారు ఉన్నట్లుగా గుర్తించారు అన్నారు.పిలిప్పీన్స్ కు చెందిన శివ కింగ్ పిన్.పిలిప్పీన్స్ కేంద్రంగా అంతర్జాతీయ నిషేధిత ఆన్లైన్ గేమింగ్ నిర్వహిస్తున్న శివ దేశవ్యాప్తంగా టీం లను ఏర్పాటు చేసుకున్న శివ పిలిప్పీన్స్ లోని మాకాటి మెట్రో మనిలా కేంద్రంగా నిషేధిత డ్రీమ్ పే 1 యాప్ ద్వారా గేమింగ్కింగ్ పిన్ కు 60శాతం, దేశీయంగా సహకరించిన సభ్యులకు 40 శాతం వాటాలు తీసుకుంటూ అమాయకమైన యువతను తప్పుదోవ పట్టిస్తున్నారు అన్నారు.కళ్యాణదుర్గం పట్టణం సిద్దపవంక వీధిలోని ఓ ఇంటిలో గత రాత్రి పోలీసుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా తలారి మధుతో మిగితా 09 మంది సభ్యులు ముఠాగా ఏర్పడి నిషేధిత గేమింగ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న పోలీసులు 19లక్షల 70వేల నగదు, కారు, 4 బైకులు, 3 ల్యాప్ ట్యాప్ లు,15 సిమ్ కార్డులు, 04 చెక్ బుక్కులు, 13 ఏటీఎం కార్డులు, 01 ట్యాబ్, 15 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుందామన్నారు. 9 బ్యాంకుల్లో 49 మందికి సంబంధించిన బ్యాంకు ఖాతాలలోని 18 లక్షల ఫ్రీజ్ చేశామన్నారు యువత ఆన్లైన్ గేమింగ్ తో తప్పుదోరి పట్టకుండా తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలు ఏమి చేస్తున్నారు అని వారు నడవడికపై నిఘా ఉంచాలన్నారు.

రహదారికి మరమ్మతులు చేపట్టండి

రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

వజ్రకరూరు మే5 ప్రభాతవార్త

మండలంలోని కమలపాడు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు మంగళవారం రహదారిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామం నుండి గుంటకల్ కి వెళ్లే రహదారి కంకర పెల్లి గుంతలపాడు అధ్వానంగా తయారయింది అన్నారు. దీనిపై ప్రయాణం సాగించాలంటే ఇబ్బందికరంగా మారిందన్నారు. అనునిత్యం వందలాది మంది రహదారి మీదుగా రాకపోకలు సాగి స్తున్నారు. ఈ సమయంలో గుంతలను తప్పించపోయి కిందపడి అనేకమంది గాయాల పాలైన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. రహదారిని నిర్మించలేకపోయినా కనీసం మరమ్మతలైన చేపట్టాలని అధికారులను కోరారు. గ్రామస్తులకు నిరసనకు మద్దతుగా రైజ్ నేషన్ ఎన్జీవో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఒంటిమిద్ది గ్రామంలో భారీ చోరీ

- 15 తులాల బంగారం అపహరణ

కళ్యాణదుర్గం, టౌన్ మే 5, ప్రభాతవార్త

దుండగులు బీరువాను ధ్వంసం చేసిన దృశ్యం

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిది గ్రామంలో మంగళవారం భారీ చోరీ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొల్ల రామాంజనేయులు ఇంటిని లక్ష్యంగా చేసుకున్న గుర్తుతెలియని దుండగులు సుమారు

మీడియాతో మాట్లాడుతున్న ← బాధితుడు

15 తులాల బంగారం, రూ.7 వేల నగదును అపహరించారు. బాధితుడు రామాంజనేయులు తన మామ అనారోగ్యంతో ఉండటంతో కుటుంబ సభ్యులతో కలిసి ఆసుపత్రికి వెళ్లగా, ఇదే అవకాశంగా భావించిన దుండగులు అర్ధరాత్రి తర్వాత ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు.బీరువాలోని అల్మారాల్లో ఉన్న బంగారం, నగదును దోచుకెళ్లినట్లు తెలుస్తోంది. రాత్రి సుమారు 2 గంటల సమయంలో ఈ చోరీ జరిగినట్లు కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు.ఉదయం ఇంటికి తిరిగి వచ్చిన కుటుంబ సభ్యులు తలుపులు విరిగిపోయి ఉండటం గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనపై కళ్యాణదుర్గం పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పోలీసులు ఆధారాలను సేకరిస్తున్నారు.పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుల జాడ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

మహిళల భద్రత మనందరి బాధ్యత

ర్యాలీలో కమిషనర్, సిఐ

హిందూపురం టౌన్ మే 05 ప్రభాతవార్త

మహిళల భద్రత మనందరి బాధ్యత అని హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, హిందూపురం రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీం అన్నారు. మంగళవారం మహిళల భద్రతపై పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని చిన్న మార్కెట్ కూడలి నుంచి గాంధీ కుదలి వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, రెండవ పట్టణ సీఐ కరీంలు మాట్లాడుతూ మహిళలకు గాని బాలికలకు కానీ ఎటువంటి ఆపద వచ్చిన వెంటనే 112 నెంబర్ కి కానీ లేదా స్థానికంగా ఉన్న పోలీసు అధికారుల నెంబర్లకు కానీ ఫోన్ చేయాలని సూచించారు. మహిళల భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు.

విశాఖ రైల్వే జోన్ గెజిట్‌పై బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి హర్షం

పుట్టపర్తి టౌన్, మే 05, ప్రభాతవార్త

బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ (ఎస్‌సీఓఆర్) ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ ప్రజల దశాబ్దాల కల సాకారమైన శుభతరుణమిదని ఆయన కొనియాడారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 2026 జూన్ 1వ తేదీ నుంచి జోన్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని కేంద్రం స్పష్టమైన గడువు విధించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లను ఈ జోన్ పరిధిలోకి తీసుకురావడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాలు విప్లవాత్మకంగా మారుతాయని విష్ణువర్ధన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. హామీల అమలులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందనడానికి ఈ గెజిట్ నోటిఫికేషనే నిదర్శనం. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ రావడం వల్ల ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ, కోస్తా ప్రాంతాలకు కొత్త రైళ్లు, మెరుగైన రవాణా సదుపాయాలు అందుతాయి అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ఏపీ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన మెట్టు గోవింద్ రెడ్డి

కణేకల్, మే 5 ప్రభాతవార్త:

కణేకల్ పట్ట ణంలో వైఎస్సార్సీపీ నాయకుడు టిఎస్ఎస్ అబ్దుల్ రౌఫ్ తనయుడు వివాహ రిసెప్షన్ వేడుకల కు రాయదుర్గం నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందం రెడ్డి, కలేకుర్తి జయరాం రెడ్డి, ఎర్రగుంట కేశవరెడ్డి, ఆర్కే బద్రి, మాజీ కన్వీనర్ ఆలూరు చిక్కన్న, ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ చిన్న శర్మాస్, మారంపల్లి మారెన్న,హళ్లి నాగరాజ్, రహీం మరియు వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

కంబదూరు ,మే 5, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు

కంబదూరు మండల కేంద్రంలోని పావగడ ప్రధాన రహదారి సుంకరాయనగుట్టు సమీపంలో మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. మడకశిర నుంచి ఓబులేష్ అనే యువకుడు బంధువుల ఇంటికి వస్తుండగా మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు క్షతగాత్రుడిని అంబులెన్స్ సహాయంతో కంబదూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం కు తరలించినట్లు సమాచారం.

స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యుడు అంకయ్యకు ఘన సన్మానం

కళ్యాణదుర్గం, మే 5 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన సత్తు అంకయ్యను మంగళవారం కళ్యాణదుర్గంలో సిపిఎం నాయకులు, న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఫిబ్రవరి నెలలో నిర్వహించిన రాష్ట్ర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బార్ కౌన్సిల్ సభ్యుడిగా అంకయ్య ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కళ్యాణ దుర్గానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కళ్యాణ దుర్గం, రాయదుర్గం ప్రాంతాల న్యాయవా దులు, సిపిఎం నాయకులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లాయర్ రఘు కీర్తన, న్యాయవాది వీరు యాదవ్, సతీష్, వినోద్, చైతన్య, రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంకయ్యను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ జాతర పాల్గొన్న మంత్రి సవిత

మంత్రి సవితను సన్మానించిన మాజీ ఎంపీటీసీ వెంకటరమణస్వామి

పెనుకొండ మే 5 ప్రభాతవార్త

మంత్రి సవితను సన్మానిస్తున్న మాజీ ఎంపీటీసీ సోమప్ప కుటుంబ సభ్యులు

వినుకొండ నియోజకవర్గం లోని కోడిగిన హళ్లి పంచాయతీ పెద్దిరెడ్డి పల్లిలో జరిగి ముత్యాలమ్మ జాతర లో మంత్రి సవితమ్మ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డిపల్లిలో మాజీ ఎంపీటీసీ వెంకటరమణస్వామి (సోమప్ప) ఇంటికి మంత్రి సవిత వెళ్లి కుటుంబ సభ్యులను కుశల ప్రశ్నలతో ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా సోమప్ప, ఆయన కుటుంబ సభ్యులు మంత్రి సవితకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాధవనాయుడు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి హనుమయ్య, రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ వెంకటేష్ , మండల కన్వీనర్ గోవిందరెడ్డి,మాజీ జెడ్పిటిసి లు సూర్యనారాయణ, బీచిగానిపల్లి బాలాజీ, టిడిపి నాయకులు ప్రవీణ్ రెడ్డి, తిలక్, సంజీవరాయప్ప,పరిగి మండల తెలుగుదేశం పార్టీ, బిజెపి,జనసేన పార్టీల నాయకులు కుటుంబ సభ్యులు,గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కమనీయంగా వెంకటరమణ స్వామి కళ్యాణోత్సవం

భగవంతుడితో బాలిక పెళ్లి రాయదుర్గంలో అనాదిగా వస్తున్న ప్రసన్న వెంకటరమణ స్వామి కళ్యాణోత్సవం

రాయదుర్గం మే 5 ప్రభాతవార్త

కళ్యాణ దృశ్యాలు

రాయదుర్గం పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయం లో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళ వారం స్వామివారి కల్యాణోత్సవం కణెం కమనీయంగా జరిగింది ఈ సంద ర్భంగా ఉదయం స్వామివారికి ప్రధాన అర్చకులు అధ్వర్యం లో సుప్రభాత సేవ పంచామృతాభిషేకం పుష్పాలంకరణ నైవేద్య పూజలు నిర్వహించారు అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు అనంతరం 11:30 నిమిషాలకు అభిజిత్ లగ్నం నందు శ్రీ స్వామివారి కళ్యాణం వైభవంగాజరిగింది. ఈ స్వామివారి కల్యాణోత్సవంలో ఒక వింతైన ఆచారం సాంప్రదాయం భగవంతునితో బాలిక పెళ్లి జరిపించడం రాయదుర్గం ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయంలో అనాదిగా వస్తా ఉంది పట్టణానికి చెందిన పద్మశాలి వంశస్థులు ప్రతి ఏటా ఒక బాలికని భగవంతునికి పెళ్లి చేయడం ఆనవాయితీ భగవంతునితో పెళ్లి జరిపిస్తే ఆ బాలికకు మంచి జరుగుతుందని నమ్మకం సంప్రదాయపద్ధంగానే పెళ్లికూతుర్ని బళ్ళారి బళ్ళారి రోడ్డు లోని మార్కండేయ దేవస్థానం నుండి వెంకటేశ్వర వెంకటరమణ స్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా వేద పండితులు మంత్రోచ్చారణతో మంగళ వాయిద్యాలతో తీసుకొచ్చారు అనంతరం స్వామివారి కల్యాణోత్సవంలో భాగంగా వివాహం జరిపించారు ఈ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు.

వేసవి వినోద శిబిరానికి మంచి స్పందన

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాలు

పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించే వినూత్న కార్యక్రమాలు

వినోద శిబిరంలో గానం చేస్తున్న భగవాన్ దాస్

కళ్యాణదుర్గం, మే 5, ప్రభాతవార్త :

జన విజ్ఞాన వేదిక కళ్యాణదుర్గం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వినోద విజ్ఞాన శిబిరానికి విశేష స్పందన లభిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు చిత్తప్ప తెలిపారు. మే 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు కళ్యాణ దుర్గం నార్త్ ప్రైమరీ స్కూల్‌లో ఈ శిబిరం కొనసాగుతోందన్నారు. శిబిరంలో పాటలు, చిత్రలేఖనం, కథలు, సులభ గణితం, పేపర్ కటింగ్ శిక్షణ, సైన్స్ ప్రయోగాలు, ఆరోగ్యపు అలవాట్లు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. పిల్లల్లో సృజనాత్మకత, విజ్ఞానాసక్తి పెంపొందిం చేలా శిక్షణ అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజునాథ్, రాజన్న, భగవాన్ దాస్, రంగనాథ్, శ్రీనివాసులు, మారుతి, మల్లికార్జున తదితరులు పాల్గొని శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ, వినోదంతో కూడిన విద్య అందిస్తున్నామని తెలిపారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

డి.హిరెహాళ్ మే 5 ప్రభాతవార్త

పేకాటరాయుళ్ల అరెస్టు చూపుతున్న పోలీసులు

ఎనిమిది మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి చెప్పారు. మంగళవారం డి.హిరెహాళ్ మండలం కుడ్లూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. పేకాటరాయుళ్లను పట్టుకొని వారి వద్ద నుండి రూ.10,350 నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ చెప్పారు. పేకాటరాయుళ్లను పట్టుకోవడంలో హెడ్ కానిస్టేబుల్ గంగన్న, సిబ్బంది కృష్ణారెడ్డి, రామాంజనేయులు, మల్లికార్జున పాల్గొన్నారు.

నేడు పెన్నహోబిళ క్షేత్రానికి మంత్రి పయ్యావుల కేశవ్

-ఉదయం జరిగే మడుగుతేరు కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి

-లక్ష్మీనరసింహస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి

ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక,ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళ క్షేత్రాన్ని సందర్శించనున్నారు. గతనెల 28వ తేదీ నుండి ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధానమైన రథోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 నుంచి 10 గంటలకు మధ్య జరిగే మడుగుతేరు కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు. మంత్రి లక్ష్మీనరసింహస్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు జరిపిస్తారని తెలుగుదేశం పార్టీ వర్గాలు తెలిపాయి. మంత్రి రాక సందర్భంగా ఆలయంలో విస్తృత ఏర్పాటు చేస్తున్నారు.

రైతు బ్యాంకు ఖాతాలో రూ.1.14 లక్షలు మాయం..!

-రైతు ప్రమేయం లేకుండానే డబ్బులు మరొక ఖాతాకు బదిలీ

-ఓటీపీలు, మెసేజ్‌లు కూడా రాలేదంటున్న బాధిత రైతు రాజు

-బ్యాంకులో ఖాతాను ఫ్రీజ్ చేయించి సైబర్ క్రైంకు పిర్యాదు

ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త

బాధితుడు జంగం రాజు



బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు మరో ఖాతాకు బదిలీ అయినట్లు చూపే ఎస్ఎంఎస్‌లు

మండల పరిధిలోని రాయంపల్లి గ్రామానికి చెందిన జంగం రాజు అనే యువరైతు బ్యాంకు ఖాతాలోని 1.14 లక్షల రూపాయలు మాయం అయింది. నగదు మరొక ఖాతాకు బదిలీ అయినట్లు బ్యాంకు ద్వారా ఎస్ఎంఎస్ రావడంతో రైతు ఖంగుతినాల్సి వచ్చింది. బాధితుడు రాజు కథనం మేరకు వివరాల్లోకి వెళితే...రాయంపల్లి గ్రామానికి చెందిన జంగం రాజు ఇటీవలే మిర్చి పంట విక్రయించాడు. దీంతో 14 లక్షల రూపాయలు డబ్బులు అతని ఉరవకొండ పట్టణంలోగల కెనారా బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయి. రెండు రోజుల క్రితమే వివిధ అవసరాలకు 11 లక్షల రూపాయలు డ్రా చేసుకున్నాడు. దీంతో ఖాతాలో ఇదివరకు ఉన్న కొంత నగదుతోపాటు పంట అమ్మిన డబ్బులు 3 లక్షలు కలిపి దాదాపు 4 లక్షల రూపాయల వరకు నిలువ ఉంది. అయితే సోమవారం సాయంత్రం 4.45 గంటల సమయంలో కెనారా బ్యాంకు నుంచి వరుసగా 50వేలు, 10వేల, 34వేలు, 10వేలు, 4వేలు ఇలా డబ్బు మరొక ఖాతాకు బదిలీ అయినట్లు ఎస్ఎంఎస్‌లు వచ్చాయి. దీంతో ఖంగుతిన్న బాధితుడు వెంటనే అప్రమత్తమై బ్యాంకుకు వెళ్లి విషయాన్ని అక్కడి అధికారులకు వివరించి తన ఖాతాలో ఎలాంటి లావాదేవీలు జరుగకుండా ఖాతాను ఫ్రీజు చేయించి సైబర్ క్రైం 1930కు పిర్యాదు చేశాడు. తనకు ఎలాంటి ఓటీపీలు, ఎస్ఎంఎస్‌లు రాలేదని అయినా ఖాతాలోని 1.14 లక్షల రూపాయలు లోకేంద్ర అనే వ్యక్తి ఖాతాకు పలు మార్లు బదిలీ అయిందని ఇది ఎలా జరిగిందో అర్థం కావడంలేదని చెబుతున్నాడు. సైబర్ క్రైం పోలీసులు ఈ మోసంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని బాధితుడు జంగం రాజు కోరుతున్నారు.

మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం..రైల్వే మంత్రిత్వశాఖ

గుంతకల్ రైల్వే మే 05 : ప్రభాత వార్త :

గుంతకల్ రైల్వే డివిజన్ రైల్వే మంత్రిత్వ శాఖ కేబినెట్ మూడు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది, ఇవి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని 19 జిల్లాలను కవర్ చేస్తాయి. దీని ద్వారా భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్ సుమారు 901 కిలోమీటర్ల వరకు పెరుగుతుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ. 23,437 కోట్లు, మరియు ఇవి 203031 నాటికి పూర్తవుతాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ, రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన మూడు ప్రాజెక్టులను ఆమోదించింది. మొత్తం వ్యయం సుమారు రూ. 23,437 కోట్లు. ఈ ప్రాజెక్టులు: 1) నాగ్దా – మథుర 3వ 4వ లైన్ 2) గుంటకల్ – వాడి 3వ 4వ లైన్ 3) బుర్వాల్ – సీతాపూర్ 3వ 4వ లైన్ ఈ సామర్థ్య పెంపు ప్రాజెక్టులు ప్రయాణ సౌలభ్యాన్ని పెంచి, భారతీయ రైల్వేల సేవలను మరింత మెరుగుపరుస్తాయి. రద్దీని తగ్గించడం, కార్యకలాపాలను సులభతరం చేయడం ప్రధాన లక్ష్యం. ప్రధానమంత్రి మోదీ నూతన భారతం" దృష్టికి అనుగుణంగా, ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ అభివృద్ధి, ఉపాధి అవకాశాలను పెంచుతాయి. ఈ ప్రాజెక్టులు పి యం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ కింద రూపొందించబడ్డాయి, ఇవి మల్టీమోడల్ కనెక్టివిటీ మరియు లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచుతాయి. ఈ మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులు సుమారు 4,161 గ్రామాలకు కనెక్టివిటీ మెరుగుపరుస్తాయి, వీటి జనాభా సుమారు 83 లక్షలు. ఈ ప్రాజెక్టులు ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు రైల్వే కనెక్టివిటీని మెరుగుపరుస్తాయి, వాటిలో: మహాకాళేశ్వర్ రణథంబోర్ నేషనల్ పార్క్ కాన్హా నేషనల్ పార్క్ కేవలదేవో నేషనల్ పార్క్ మథుర, వృందావన్ మంత్రాలయం (శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం) గుంతకల్ శ్రీ నెత్తికంటి ఆంజనేయ స్వామి దేవాలయం (కసాపురం) శ్యామంత దేవాలయం నైమిశారణ్యం (నీమసార్) ఈ ప్రాజెక్టులు బొగ్గు, ఆహార ధాన్యాలు, సిమెంట్, ఎరువులు, ఇనుము, ఉక్కు వంటి సరుకుల రవాణాకు కీలకం. ఇవి అమలు అయిన తర్వాత: అదనంగా 60 యం. టీ.పి. ఏ (మిలియన్ టన్నులు ప్రతి సంవత్సరం) సరుకు రవాణా పర్యావరణానికి అనుకూల రవాణా చమురు దిగుమతులు తగ్గింపు (సుమారు 37 కోట్లు లీటర్లు) సి ఓ 2 ఉద్గారాలు తగ్గింపు (సుమారు 185 కోట్లు కిలోలు) ఇది 7 కోట్ల చెట్లు నాటినంత ప్రయోజనం ఇస్తుంది.

జర్నలిస్టులపై దాడిని అరికట్టండి

ఎస్ఐ రమేష్ బాబుకు విలేకరుల వినతి పత్రం

గుడిబండ మే 5 ప్రభాతవార్త

ఎస్ఐ కు వినతి పత్రం అందిస్తున్న విలేకరులు

అనంతపురం పట్టణం లోని మనం దినపత్రిక జర్నలిస్టు లక్ష్మీనారాయణ పై దాడిని ఖండిస్తూ గుడిబండ మండల విలేకరులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ గీతం కళాశాల మనీషా నాయర్ తన అనుచరులతో కలిసి జర్నలిస్టు లక్ష్మీనారాయణ పై దాడి చేసిన ఘటన పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని విలేకరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

- 10 మంది క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్ - పిలిప్పీన్స్ కేంద్రంగా ఆన్లైన్ గేమింగ్
- రూ.19,70,500 నగదు, కారు, 4 బైకులు, 3 ల్యాప్ ట్యాప్ లు స్వాధీనం

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అధికారులు

నిందితుల నుండి స్వాధీన పరుచుకున్న నగదు ఇతర వస్తువులు

అనంతపురం క్రైమ్ మే 5 ప్రభాతవార్త

అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ ముఠా రాయుళ్ల ఆటను పోలీసులు కట్టించారు. మీటింగ్ కు పాల్పడుతున్న 10 మంది ముఠాను అరెస్టు చేసి వారి నుండి రూ.19, 70,500లు, కారు, 4 ద్విచక్రవాహనాలు, 3 ల్యాబ్ ట్యాబ్ లను స్వాధీన పరుచుకున్నారు. వివరాలను జిల్లా ఎస్పీ జగదీష్ మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో తలారి మధు, వయస్సు 33 సం,,లు సిద్దప్పవంక వీధి, కళ్యాణదుర్గం పట్టణం, వేపరాళ్ళ మహమ్మద్ మోల, వయస్సు 25 సం,,లు, కుమ్మర వీధి, కళ్యాణదుర్గం పట్టణం. షేక్ బాబ్జాన్, వయస్సు 32 సం,,లు, ఎర్రనేల వీధి, కళ్యాణదుర్గం పట్టణం. షేక్ రోషన్ వలి, వయస్సు 31 సం,,లు, ఇందిరమ్మ కాలనీ, కళ్యాణదుర్గం పట్టణం. మాకోడికి శ్రీనివాసులు, వయస్సు 47 సం,,లు, ఎర్రనేల వీధి, కళ్యాణదుర్గం పట్టణం. తిమ్మయ్య, వయస్సు 45 సం,,లు, జెల్లిపల్లి గ్రామం, కంబదూరు మండలం. రాగవెంకట పవన్ కుమార్, వయస్సు 25 సం,,లు, శ్రీనివాసపురం గ్రామం, జంగారెడ్డి గూడెం మండలం, ఏలూరు జిల్లా. సుంకరవైన కిరణ్, వయస్సు 32 సం,లు, పిల్లలమర్రి గ్రామం, సూర్యపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం (ప్రస్తుత నివాసం వనస్థలిపురం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.) రాపాక ప్రశాంత్, వయస్సు 33 సం,లు, కోటిలింగాల గ్రామం, వెలగటూరు మండలం, జగిత్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం. గద్దవలస మణ్ణికఠ రాజ, వయస్సు 28 సం.లు. అజిత్ సింగ్ నగర్, విజయవాడ. పరారీలో ఉన్న నిందితులు : సచిన్ , కర్నాటక రాష్ట్రం. శివ, పిలిప్పీన్స్ .. ..స్వాధీనం చేసుకున్నవి : నగదు రూ 19,70,500/, ఒక కారు, 4 బైకులు, 03 ల్యాప్ ట్యాప్ లు, 01 ట్యాబ్, 15 మొబైల్ ఫోన్స్, 1 పవర్ బ్యాంక్, 15 సిమ్ కార్డులు, 13 ఎటిఎం కార్డులు, 04 చెక్ బుక్ లు, 01 ఖాళీ బ్యాంకు పాస్ బుక్కు, 06 స్కానర్లు, 01 డ్రీమ్ ప్లే 1 బ్లూటూత్, 03 పెన్ డ్రైవులు, 02 కార్డ్ రీడర్స్, 100 డ్రీమ్ ప్లే 1 పబ్లిసిటి కార్డ్స్ , 03 కార్గో జీన్స్ ప్యాంట్లు...9 బ్యాంకుల్లో రూ. 18.20 లక్షల ఫ్రీజ్ చేసారు. ముఠా నేపథ్యం :ప్రస్తుతం అరెస్టయిన ఈ 10 మంది సభ్యులు కూడా పిలిప్పీన్స్ కేంద్రంగా అంతర్జాతీయ నిషేధిత ఆన్లైన్ గేమింగ్ నిర్వహిస్తున్న శివ ముఠాకు చెందిన వారు. ఇతను పరారీలో ఉన్నాడు. సదరు శివతన కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు భారతదేశ వ్యాప్తంగా ముఠా సభ్యులను ఏర్పాటు చేసుకొన్నాడు. వారి ద్వారా మూల్ అక్కౌంట్లు...వారి పాస్ బుక్కులు మరియు సిమ్ కార్డులను సేకరించి ఢిల్లీ కేంద్రంగా పని చేయు తన ముఠాలోని సభ్యుల ద్వారా సదరు సిమ్ కార్డులను పిలిప్పీన్స్ దేశానికి కార్గో జీన్స్ పాంట్ల ద్వారా తెప్పించుకుంటాడు. పిలిప్పీన్స్ లోని మాకాటి మెట్రో మనిలా అను ప్రదేశాన్ని కేంద్రంగా చేసుకొని నిషేధిత డ్రీమ్ ప్లే 1 యాప్ ద్వారా మూడు సంవత్సరాల నుండి ఆన్లైన్ లో క్యాషినో, రోలెంట్, డ్రాగన్, మోనోపోలో, క్రికెట్ బెట్టింగ్, ఇతర నిషేధిత గేములను ఆడిస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు. క్రికెట్ బెట్టింగ్ లావాదేవీలు అన్నీ దాదాపుగా ఫోన్ పే ద్వారా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇన్స్టాగ్రాం ద్వారా శివకు...తలారి మధుకు మూడేళ్ల కిందట పరిచయం ఏర్పడింది. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహణకు సహకరిస్తే తనకు వచ్చే అమౌంటులో 60 శాతం తను తీసుకుని మిగితా 40 శాతం ఏజంట్లుగా ఉంటే మీ ఖాతాల్లో వేస్తానని శివ చెప్పడంతో మధు అంగీకరించాడు. దీంతో తలారి మధు స్థానికంగా ఉన్న వేపరాళ్ల మహమ్మద్ ,షేక్ బాబ్జాన్ , షేక్ రోషన్ వలీ, మాకొడికి శ్రీనివాసులు, తిమ్మయ్యలను సిద్ధం చేసుకున్నాడు. పవన్ కుమార్, కిరణ్ , ప్రశాంత్ , మణికంఠరాజులను జత చేసుకుని వీరంతా కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వీరందరు కూడా సులువుగా డబ్బు సంపాదించాలని భావించి నిషేధిత ఆన్లైన్ డ్రీమ్ ప్లే 1 యాప్ ద్వారా గేమింగ్ కు పాల్పడుతున్నారు.

ఇందులో పిలిప్పీన్స్ లో ఉంటున్న శివతో తలారి మధు క్రియాశీలకంగా పని చేస్తున్నాడు. ఆన్లైన్ గేమింగ్ లో అమౌంటు లావాదేవీల కోసం సుమారు 70 మంది స్థానికుల ద్వారా వివిధ బ్యాంకుల్లో తలారి మధు ఖాతాలు తెరిపించి పాసు బుక్కులు సిద్ధం చేసుకున్నాడు. బ్యాంకు పాసు బుక్కులు పేరున్న వ్యక్తులకు రూ. 10 వేలు ఇచ్చాడు. అంతేకాకుండా... ఫోన్ పే లావాదేవీల కోసం వేరే వారి పేరున సిమ్ కార్డులు తీయించి... వీటన్నింటినీ డిల్లీలో ఉన్న మిగితా ముఠా సభ్యుల సహకారంతో కార్గో జీన్స్ ప్యాంట్ల పార్శిళ్ల ద్వారా పిలిప్పీన్స్ కు పంపారు. ఫోన్ పే లావాదేవీలన్నీ సదరు సిమ్ కార్డుల ద్వారానే కొనసాగాయి. ఈ కేసు ప్రాథమిక విచారణలో భాగంగా ఈ ముఠా సభ్యులకు సంబంధించి 9 బ్యాంకుల్లో నిల్వ ఉన్న సుమారు రూ.18.20 లక్షల సొమ్మును ఫ్రీజ్ చేయాలని కోరుతూ సంబంధిత బ్యాంకుల అధికారులకు పోలీసులు లేఖలు ఇచ్చారు. ఈ ముఠా గుట్టురట్టు ఇలా : ప్రస్తుతం కొనసాగుతోన్న ఐపీఎల్ నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్ జరుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జగదేష్ ఆదేశాలు జారీ చేశారు. కళ్యాణదుర్గం డీఎస్పీ పి.రవిబాబు పర్యవేక్షణలో కళ్యాణదుర్గం అర్బన్ సి.ఐ హరినాథ్, రాయదుర్గం రూరల్ సి.ఐ కె.వెంకటరమణ, ఎస్సైలు వై. నాగమధు నబీ రసూల్, స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి బృందంగా ఏర్పడి రాబడిన సమాచారము మేరకు సోమవారం రాత్రి కళ్యాణదుర్గం పట్టణం సిద్దపవంక వీధిలోని ఓ ఇంటిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తలారి మధుతో మిగితా 9 మంది సభ్యులు ముఠాగా ఏర్పడి రోలెంట్, డ్రాగన్, క్యాసినో, మోనోపోలో, క్రికెట్ ఆన్లైన్ బెట్టింగ్ మరి ఇతర నిషేదిత ఆటలను డ్రీమ్ ప్లే 1 ఆన్లైన్ యాప్ ద్వారా ఆడుచుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. క్రికెట్ బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనడం చట్టపరంగా తీవ్రమైన నేరం. ఇటువంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబు.ఒక్కో కుటుంబానికి రూ.1.50లక్షల చొప్పున సాయం చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సునీత.

అనంతపురం రూరల్, మే 05 ప్రభాతవార్త :

కష్టాల్లో ఉన్న కుటుంబాల విషయంలో మరోసారి ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు తన ఔదార్యాన్ని చాటుకు న్నారు. రాప్తాడు నియోజకవర్గంలో అకాల మరణం పొందిన రెండు కుటుంబాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించారు. ఆత్మకూరు మండలం పంపనూరు తం డాకు చెందిన వడిత్యా సురేష్ నాయక్ ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించారు. దీంతో సురేష్ నాయక్ కుటుం బంలో తీర విషాదం అలుముకుంది. అలాగే అనంత పురం రూరల్ మండలం, రాచానపల్లి పంచా యతీకి చెందిన కరిటికొండ లింగమయ్య ప్రమాదవశాత్తు వాగు లో పడి మరణించారు. కుటుంబ పెద్దలు ఇలా అకాల మరణం చెందిన విషయాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీతకు స్థానిక నాయకులద్వారాతెలియజేశారు. వెంటనే ఆమె స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఆయన ఎంతో మానవతా దృక్పథంతోఒక్కోకుటుంబానికి ఒకటిన్నర లక్షల రూపాయల చొప్పున సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించారు.ఎమ్మెల్యే సునీత అనంతపురంలోని క్యాంప్

బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కార్యాలయంలో సురేష్ నాయక్ సతీమణి సాయి లక్ష్మికి,లింగమయ్య సతీమణి కరిటికొండ ధనలక్ష్మికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. సీఎం చంద్రబాబు ఎంతో మంచి హృదయంతో ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఈ సాయం మాత్రమే కాకుండా భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా.ఆ కుటుంబాలకు నా తర ఫున.. పార్టీ తరఫున అండగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు.

అపస్ అనంతపురం నగర ప్రధాన కార్యదర్శిగా బి.శ్రీనివాసులు ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, మే 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) అనంతపురం నగర ప్రధాన కార్యదర్శిగా అనంతపురంలో ప్రభాకర్ నగర పాలక ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్గా పనిచేస్తున్న శ్రీనివాసులును, అపస్ అనంతపురం నగర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు. నగర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీనివాసులు మాట్లాడుతూ.. సంఘము యొక్క సిద్ధాంతాలు, లక్ష్యాలు నచ్చి నేను ఈ సంఘంలో బాధ్యత తీసుకోవడం జరిగింది. జాతీయ భావజాలంతో పనిచేస్తున్న సంఘంలో పనిచేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కళ్యాణి, ఎర్రిస్వామి మాట్లాడుతూ..దేశ రక్షణ కోసం ఆర్మీలో పని చేసి ప్రస్తుతం ఉపాధ్యాయుడుగా ఎంపికై ప్రస్తుతం ఉపాధ్యాయుడిగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్న శ్రీనివాసులు సంఘం అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తు న్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర గౌరవ సలహాదారులు వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా ఉపా ధ్యక్షులు హర్షవర్ధన్, రామన్న, జిల్లా కార్యదర్శులు పీజీ రమేష్, దాసరి వరదరాజులు, మలోబన్న కార్యవర్గ సభ్యులు పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.



బి.శ్రీనివాసులు

.గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోండి

- ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, మే 5 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వేసవి కాలం తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ భాస్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు పంచాయితీ కార్యదర్శిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు డిప్యూటీ ఎంపిడిఓ విజయ్కుమార్, డిప్యూటీ తహశీల్దారు సూర్య ప్రతాప్, డిప్యూటీ ఎంపిడిఓ అక్బర్, మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్కుమార్, మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో శక్తి యాప్పై అవగాహన కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, మే 5 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా యస్.పి.పి.జగదీశ్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్స్టేషన్ వారు మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన శక్తి యాప్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎ.ఎస్.ఐ వన్నూర్ రెడ్డి ఎ.ఎస్.ఐ పద్మావతి మాట్లాడుతూ.. మహిళల రక్షణలో శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా పోలీసులకు వెంటనే సమాచారం చేరుతుందని, మహిళలు భద్రంగా ఉండేందుకు ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్ఎవి ప్రసాద్, ఎఓ ఎ.శ్రీనాథ్, కానిస్టేబుల్ ఈశ్వరమ్మ, ఎన్ఎన్.ఎస్.ఎస్.పిఓ.జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన్ రెడ్డి, అధ్యాపకులు జి.రాకేష్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

శక్తి యాప్పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఎస్డబ్ల్యూటిప క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, మే 5 ప్రభాతవార్త

సావిత్రిబాయి పూలే మహిళా టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో తయారు చేసిన 2026 నూతన సంవత్స రం క్యాలెండర్లను మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు.

క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎంపిడిఓకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పిఎస్ నాయకులు

శింగనమల,

మే 5 ప్రభాతవార్త

ఇటీవల శింగనమల ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ భాస్కర్ను మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శింగనమల ఎమ్మార్పిఎస్ నాయకులు ఎంఎస్పి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందిం చి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎస్పి చిన్నజలాలపురం ఓబుళేసు, గురుగుంట్ల ఓబుళేసు, నాయినపల్లి ఓబుళేసు, పాల్గొన్నారు.



ఎంపిడిఓను సన్మానిస్తున్న దృశ్యం

దేశమంతా మోదీ నాయకత్వాన్ని కోరుకుంటోంది

- మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రఫి

అనంతపురం సిటీ,

మే 5 ప్రభాతవార్త

దేశమంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని కోరుకుం టోందని, నిన్నటి మూడు రాష్ట్రాల విజయమే ఇందుకు నిదర్శనమని బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రఫి పేర్కొన్నారు. దేశంలో ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నిల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం సాధజంచడం హర్షనీయమన్నారు. ప్రధాన మంత్రినరేంద్రమోదీ అభివృద్ధి తమ రాష్ట్రాలకు కూడా కావాలన్న ఆకాంక్షతో డబుల్ ఇంజిన్ సర్కార్ను కోరుకుంటూ ఆయాప్రాంతాల ప్రజలంతా బిజెపి వెంట నడిచారన్నారు. రాబోయే రోజుల్లో దేశం నరేంద్ర మోదీనాయకత్వంలో ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రఫి

జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు అనూష ఎంపిక

అభినందించిన డిఎస్డిఓ మంజుళ

అనంతపురం సిటీ, మే 5 ప్రభాతవార్త

.సౌత్ ఇండియా జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు జిల్లా నుంచి అనూష ఎంపిక కావడం పట్ల డిఎస్డిఓ మంజుళ ఆమెను అభినందించారు. ఈ నెల 15 నుంచి 17 వరకు పాండిచ్చేరిలో జరగనున్న అండర్-15 జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు జిల్లా నుంచి అనూష రాష్ట్ర జట్టులో పాల్గొననున్నారు. అనూష ఈ ఏడాదిలోనే మూడు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొ నుం డటం పట్ల ఆమెను డిఎస్డిఓ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింతగా రాణించాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్ రాఘవేంద్ర తదితరులు పాల్గొననున్నారు.

అనుషను అభినందిస్తున్న డిఎస్డిఓ మంజుళ

శుక్రవారం బిటెక్, ఎంబిబిఎస్, బిఎఎంఎస్, లా కోర్సులకు అడ్మిషన్లు

అనంతపురం కల్చరల్, మే 5 ప్రభాతవార్త

అనంతపురం మొదటి రోడ్డులోని శ్రీకాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయం ఫంక్షన్ హాల్లో శుక్రవారం సాయంత్రం 5గం నుండి రాత్రి 8 గంల వరకు కంచి విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో బిటెక్, ఎంబిబిఎస్, బిఎఎంఎస్, లా, ఇతర డిగ్రీ కోర్సులకు స్పోర్ట్స్ కౌన్సెలింగ్, అడ్మిషన్స్ను యూనివర్సిటీ ప్రతినిధులు నిర్వహించనున్నట్లు జిల్లా బ్రాహ్మసంఘం నాయకులు ఎఎల్ఎన్ శాస్త్రి (రాష్ట్ర నాయకలు) తెలిపారు. ఈ సదా అవకాశాన్ని జిల్లా వాసులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అద్వకేట్ రామ సుబ్రమణ్యం, సివి.మురళీధర్, కరణం రామసుబ్బారావు, నార్పల మారుతి, సత్యనారాయణ శర్మ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ రైల్వే జోన్ గెజిట్పై హర్షం వ్యక్తం చేసిన బిజెపి నేత విష్ణువర్ధన్రెడ్డి

కదిరి, మే 5 ప్రభాతవార్త

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్.విష్ణువర్ధన్రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల దశాబ్దాల కల సాకారమైన శుభ పరిణామం అనికొనియాడారు. మంగళవారం ఇందుకు సంబంధించిన ప్రకటన విడుదల చేస్తూ2026 జూన్ 1వ తేది నుంచి జోన్ కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని కేంద్ర స్పష్టమైన గడువు విధించడం చారిత్రాత్మకమైన నిర్ణయమని పేర్కొన్నారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, రైల్వే డివిజన్లు ఈ జోన్ పరిధిలోకి తీసుకురావడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాలు విప్లవాత్మకంగా మారుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ ప్రధానినరేంద్రమోదీ కేంద్రరైల్వే శాఖ మంత్రికి ఆంధ్రప్రదేశ్ తరుపునప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జోన్ ఏర్పాటుతో స్థానికంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు పారిశ్రామికంగా రా ష్ట్రంమరింతముందుకు పోతుందని ఆయన స్పష్టం చేశారు.

బిజెపి నేత విష్ణువర్ధన్రెడ్డి

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తక్షణమేఏర్పాటు చేయాలి

- జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, మే 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేసి క్వింటా మొక్కజొన్నను రూ.2400లతో కొనుగోలు చేయానలి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏపిరైతు సంఘం రాష్ట్ర మితి పిలుపు మేరకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించాలని జిల్లారైతు సంఘం అధ్యక్షులు చిన్నప్ప యాదవ్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజి నేయులు ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దారు డి.సూర్యప్రతాప్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రబి సీజన్లో రాష్ట్ర వ్యాప్తంగా 12.50లక్షల ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేశారని, మార్చి చివరి నుంచే మొక్క జొన్న మార్కెట్కు వచ్చింది, కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్క జొన్నకు 2400 మద్దతు ధర ప్రకటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని అనానరు. కొందరు వ్యాపారస్తులు సిండికేట్ అయి మొక్కజొన్న రైతులను మోసం చేస్తున్నారని చిన్న, సన్న కారు, కౌలు రైతులే ఎక్కువగా మొక్కజొన్న పంట ను సాగు చేశారని, కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు వెంటనే మద్దతు ధర ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునిస్వామి, రైతు సంఘం నాయకులు గోపాళకృష్ణ జయరామ్, నాయక్, రమణయ్య, లక్ష్మయ్య, హనుమప్ప, రైతులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిన్నప్ప యాదవ్

శాంతిభద్రతల విషయంలో రాజీ పడొద్దు

- రామగిరి నూతన సిఐకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్ తో సీఐ మహమ్మద్ అలీ మర్యాదపూర్వక భేటీ

చెన్నేకొత్తపల్లి, మే 05 ప్రభాతవార్త

శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేయాలని రామగిరి నూతన సీఐ ఎస్.కె మహమ్మద్ అలీకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. మంగళవారం, రామగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్గా నియమితులైన మహమ్మద్ అలీ అనం తపురం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. రామగిరి సర్కిల్ పరిధి లోని అంశాల గురించి వారు చర్చించారు. సర్కిల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా స్నేహపూర్వకంగా చెప్పుకునే వాతావరణం ఉండాలని వారు సూచించారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే.. ఏ పార్టీకి చెందిన వారైనా సరే... కఠినంగా వ్యవ హరించాలన్నారు. పోలీసుల విధి నిర్వహణకు తమ సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. చట్టం విష యం లో పార్టీలు చూడాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్కు పుష్పగుచ్చాలు అందజేస్తున్న నూతన సిఐ మహ్మద్ ఆలీ

ఉమ్మడి జిల్లా లో గల పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిజిటల్ అసిస్టెంట్ల ఎస్.ఆర్. ల పరిశీలన

అనంతపురం రూరల్ మే 5 ప్రభాతవార్త :

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పంచాయతీ అభివృద్ధిఅధికారులు,సెక్రటరీలు డిజిటల్ అసిస్టెంట్ల సర్వీస్ రిజిస్టర్ల పరిశీలన ప్రక్రియ మొదలైందని డి పి ఓ నాగరాజు నాయుడు తెలిపారు.పంచాయతీల పునర్విభజన నేపథ్యంలో ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్ల పరిశీలన ప్రక్రియ సందడిగా మొదలైంది పంచాయతీ సెక్రటరీలువివిధక్యాటగిరీలుగా ఉండగా.. స్పెషల్ గ్రేడ్ ,గ్రేడ్ 1, 2, 3 గా పునర్విభజన చేసే క్రమంలో ఈ ప్రక్రియ మొదలైందని,ఈ వెరిఫికేషన్ ప్రక్రియ లో ఉమ్మడి జిల్లా ఎంపీడీవో లు మరియు వారి ఆఫీసు సిబ్బంది, ఉమ్మడి జిల్లా ట్రెజరీ అధికారులు, ఆడిట్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు మరియు రెండు జిల్లాల జిల్లా పంచాయతీ అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని పరిశీలన చేస్తున్నారు.

తమిళనాడు రాజకీయాల్లో తెలుగు బిడ్డ సత్తా

- 90 శాతం సక్సెస్ రేటుతో యశ్వంత్ పెమ్మసాని ప్రభంజనం

అనంతపురం కల్చరల్, మే 5 ప్రభాతవార్త

తమిళనాడు రాజకీయ ముఖచిత్రం మారుతోంది. ద్రవిడ గడ్డపై ఈసారి ఒక తెలుగు (అనంత జిల్లా) యువకుడి వ్యూహరచన సంచలనం సృష్టించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పొలిటికల్ స్ట్రాటజిస్ట్ (పిఆర్)గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు యశ్వంత్ పెమ్మసాని. పది మంది అభ్యర్థులకు వ్యూహకర్తగా వ్యవహరించగా, అందులో ఏకంగా తొమ్మిది మంది విజయభేరి మోగించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. ఎన్నికల రణక్షేత్రంలో అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించేది వ్యూహం. యశ్వంత్ పెమ్మసాని పర్యవేక్షణలో బరిలోకి దిగిన 10 మంది అభ్యర్థులలో 9 మంది ఘనవిజయం సాధించడం ఆయనకున్న రాజకీయ చతురతకు నిదర్శనం. ఈ అద్భుత పనితీరుపై టివికె అధినేత స్వయంగా స్పందిస్తూ.. యశ్వంత్కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

యశ్వంత్ పెమ్మసాని

ఇది కేవలం ఒక వ్యక్తి విజయం కాదు, క్షేత్రస్థాయిలో ప్రజల నాడిని పట్టుకుని చేసిన పక్కా వ్యూహం ఫలితం.

ఇది ప్రజలు సృష్టించిన విజయం : యశ్వంత్..

తన సక్సెస్ పై యశ్వంత్ పెమ్మసాని వినమ్రంగా స్పందించారు. ఈ విజయం క్రెడిట్ అంతా ఓటర్లకే ఇచ్చారు. ఈ విజయం ప్రజలది. వారు మార్పును కోరుకున్నారు. ఆ మార్పులో నేను భాగమవ్వడం నా అదృష్టం. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. థాంక్యు సీఎం సార్ ఫర్ ట్రస్టింగ్ మి అంటూ తన కృతజ్ఞతను చాటుకున్నారు. తమిళనాడు వంటి క్లిష్టమైన రాజకీయ వాతావరణంలో, ఒక తెలుగు వ్యక్తి వ్యూహకర్తగా ఇంతటి భారీ విజయాన్ని అందుకోవడం పట్ల తెలుగు రాష్ట్రాల నుండి కూడా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. రాబోయే రోజుల్లో యశ్వంత్ పెమ్మసాని పేరు మరిన్ని సంచలనాలకు కేరాఫ్ అడ్రస్ కాబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

6న కల్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లో అదనపు సివిల్ జడ్జి కోర్టుల (జూనియర్ డివిజన్) ప్రారంభం

- డిజిటల్ విధానంలో వర్చువల్గా ప్రారంభించనున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురము జిల్లా కల్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు సివిల్ జడ్జి కోర్టులను (జూనియర్ డివిజన్) బుధవారం ఉదయం 10.00 గంటలకు డిజిటల్ విధానంలో వర్చువల్గా హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఉమ్మడి జిల్లా గౌరవ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఈ.భీమారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అనుమతి మేరకు మూడు కొత్త కోర్టుల భవనాలు అదనపు సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్), కల్యాణదుర్గం, 2వ అదనపు సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్) కల్యాణదుర్గం, అదనపు సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్), రాయదుర్గం. ఈ నూతన కోర్టులను ఆయా ప్రాంగణాలలోనే 06 మే 2026న ఉదయం 10.00 గంటలకు డిజిటల్ విధానంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించనున్నారు. ఈ కోర్టుల స్థాపనతో ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, త్వరితగతిన అందుబాటులోకి రానున్నాయి. కల్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.

ఆర్థిక నేరాలకు అడ్డాగా మారుతున్న కళ్యాణదుర్గం..?

మొదటిపేజీ తరువాయి.... బెట్టింగ్ వ్యవహారం కళ్యాణదుర్గంలో కలకలం రేపింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, సోషల్ మీడియా పరిచయాల ద్వారా విదేశాల్లో ఉన్న వ్యక్తులతో సంబంధాలు ఏర్పరుచుకుని, కొందరు యువకులు ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఇందుకోసం పలువురి పేర్లపై బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డులు వినియోగించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఐపీఎల్ బెట్టింగ్లపై ప్రత్యేక నిఘా నేపథ్యంలో పోలీసులు నిర్వహించిన దాడుల్లో కళ్యాణదుర్గం చెందిన కొందరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అలాగే, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో బ్యాంకు ఖాతాల ద్వారా ఆర్థిక అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలు కూడా రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చకు దారితీశాయి. ఈ అంశంపై స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. ఇక ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఆరోపణలు కూడా ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల సబ్రిజిస్ట్రార్ కార్యాలయానికి చెందిన ఓ ఉద్యోగి లక్షల్లో లంచం స్వీకరిస్తూ ఏసీబీ అధికారులకు చిక్కిన ఘటన ప్రజల్లో చర్చనీయాంశ మైంది. ఈ పరిణామాల నేపథ్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వివిధ శాఖల పనితీరుపై మరింత పర్యవేక్షణ అవసరమని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలు, అక్రమ ఆర్థిక లావాదేవీలపై సంబంధిత శాఖలు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వైసిపి హయాంలో ఆగిపోయిన పుట్టపర్తి సమగ్ర త్రాగునీటి ప్రాజెక్టుకు మళ్ళీ జీవం

మొదటిపేజీ తరువాయి.... నిధులు వెనక్కి వెళ్ళిపోయాయి. ఆ పథకం కూడా వైసిపి ప్రభుత్వం రద్దు చేశారు. గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాజెక్టు వ్యయంపై సుమారు రూ.56 కోట్ల వరకు అదనంగా పెరిగి, ప్రభుత్వంపై మళ్ళీ అదనపు భారం పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పుట్టపర్తి ప్రజలకు శాశ్వతంగా త్రాగునీటి పథకాన్ని పునరుద్ధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా తీసుకెళ్లారు. స్పందించి తిరిగి ప్రాజెక్టును మళ్లీ పునరుద్ధ రించేలా కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి సుమారు 136 కోట్లతో ఈ సమగ్ర త్రాగునీటి పథకం పనులు సాగేలా ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో ఉత్తర్వులు తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టు పనులు జిందాల్ కంపెనీ చేపట్టనుం ది, వేగంగా నిర్మాణ పనులు అయ్యే విధంగా ఎమ్మెల్యే చర్యలు తీసుకొనున్నారని తెలిపారు.

నేడు లక్ష్మి నారసింహుని బ్రహ్మరథోత్సవం

- మెరుగైన ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు - పెన్నహోబిళ క్షేత్రానికి వేలాది తరలివస్తున్న భక్తజనం - నేటి ఉదయం మడుగుతేరు, సాయంత్రం ధూళోత్సవం

శ్రీవారి బ్రహ్మ రథాన్ని ముస్తాబు చేస్తున్న దృశ్యం

ప్రత్యేకా లంకరణలో లక్ష్మినరసింహ స్వామి మూల విరాట్

: క్షేత్రంలో వెలసిన భక్తుల గుడారాలు

భక్తులకు అందించడానికి సిద్ధం చేసిన నీళ్ల ప్యాకెట్లు

ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినారసింహుని బ్రహ్మ రథోత్సవం స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం బహుళ పంచమి బుధవారం సాయంత్రం (నేడు) జరుగనుంది. గత నెల 28వ తేది నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రధానమైన బ్రహ్మరథోత్సవాన్ని తిలకించడానికి జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు క్షేత్రానికి తరలివస్తుండగా వారి సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో గతానికి భిన్నంగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక, మెరుగైన ఏర్పాట్లు జరిగాయి. ప్రధాన ఆలయాన్ని, గోపురాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. భక్తులు సులువుగా శ్రీవారిని దర్శించుకోవడానికి శాశ్వత బారీకేడ్లు ఏర్పాటు చేశారు. వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని చలువ పందిళ్ళ, షామియానాలు ఏర్పాటు చేశారు. క్షేత్రంలో విద్యుత్ వెలుగులు విరజిమ్మేలా విద్యుత్‌శాఖతో కలిసి భారీ ఎల్ఈడీ దీపాలతో టవర్లను ఏర్పాట్లు చేశారు. తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో కలిసి సిస్టం ట్యాంకులకు 24 గంటలు నీటి సరఫరాకు ఏర్పాట్లు చేయడంతోపాటు గ్రామాల్లో బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు నీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పారిశుధ్యాన్ని మెరుగుపర్చడంతోపాటు పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. మంగళ వారం ఉదయం నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో క్షేత్రం కిట కిటలాడగా అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి వాహనాలు రద్దీగా కనిపించింది. బుధవారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల మధ్య మడుగుతేరు, సాయంత్రం బ్రహ్మ రథోత్సవం (ధూళోత్సవం) సాంప్రదాయం ప్రకారం జరుగుతాయని భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు కోరారు.

ప్రత్యేక బస్సులను నడుపుతున్న ఆర్టీసీ : లక్ష్మినరసింహస్వామి రథోత్సవం సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో పెన్నహోబిళం క్షేత్రానికి 22 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ హంపన్న తెలిపారు. ఉరవకొండ డిపోకు చెందిన 12 బస్సులు, ఇతర డిపోల నుంచి మరో 10 బస్సులను రప్పించడం జరిగిందన్నారు. ఉరవకొండ బస్టాండ్ నుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్సులను నడుపుతున్నామన్నారు. ప్రత్యేక బస్సుల్లో పెద్దలకు 20 రూపాయలు, పిల్లలకు హాఫ్ టికెట్ 10 రూపాయలు వసులు చేయడం జరుగుతుందని మహిళలకు ఉచిత ప్రాయాణ సౌకర్యంకు సంబంధించి ప్రత్యేక బస్సుల్లోనూ స్త్రీ శక్తి పథకం వర్తిస్తుందన్నారు.

22 నెలల్లో 60కోట్లతో అభివృద్ధి, ఎమ్మెల్యే పరిటాల సునీత

- రూరల్ మండలంలో ఒకేరోజు 1.85 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం - మేము మాటలు చెప్పే నేతలం కాదు - చెప్పామంటే చేసి చూపిస్తామన్న ఎమ్మెల్యే సునీత.

సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, మే 05 ప్రభాతవార్త :

కేవలం 22 నెలల్లోనే అనంతపురం రూరల్ మండలంలో 60కోట్లతో అభివృద్ధి పనులు చేశామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతఅన్నారు. మంగళవారం ఒక్కరోజే ఆమె 1కోటి 85లక్షల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతపురం రూరల్ మండలం బళ్లారి బైపాస్, శ్రీకృష్ణ నగర్ 2వ క్రాస్ నుంచి రాఘవేంద్ర కాలనీ వరకు 50లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి, మట్టి రోడ్లను ప్రారంభించారు. అనంతరం కక్కలపల్లి కాలనీ గౌతమి విల్లాస్, టీ పాయింట్, మబ్బు కొట్టాలలో రూ.1.35 కోట్ల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో నిర్మించిన 3సి.సి రోడ్లను ప్రారంభించారు. ముందుగా కాలనీలకి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు కాలనీవాసులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. భారీ సంఖ్యలో టపాసులు కాలుస్తూ పూల వర్షం కురిపిస్తూ ఆమెకు ఘన స్వాగతం చెప్పారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఆమెరోడ్లనుప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రూరల్ మండలంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో గతంలో నేతల మాటలు కోటలు దాటేవని కానీ ఆచరణలో మాత్రం శూన్యం అని విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల్లోనే సుమారుగా 60కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రధానంగా ఉపాధి హామీ నిధులతో 140 సిసి రోడ్లను 20కోట్ల నిధులతో నిర్మించామన్నారు. 20కోట్ల నిధులతో 10 బిటి రోడ్లను నిర్మించి నట్లు చెప్పారు. 3కోట్ల 50 లక్షలతో 11 హెల్త్ క్లినిక్ భవనాలు నిర్మించామన్నారు. ఇక సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ప్రతినెల 11వేల 9వందల 33మందికి 5 కోట్ల 33 లక్షలు మొత్తాన్ని పింఛన్ల రూపంలో అందజే స్తున్నామన్నారు. అంతేకాక తల్లికి వందనం, డ్వాక్రా రుణాలు, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీ భవ, రైతులకు సబ్సిడీ ఎరువులు పనిముట్లు, గోకులం షెడ్లు నిర్మాణం, సీఎంఆర్ఎఫ్ నుంచి సహాయం చేయడం లాంటి అనేక సంక్షేమ పథకాలు రికార్డుస్థాయిలో అందిస్తున్నట్లు చెప్పారు. రూరల్ మండల పరిధిలో జనాభాకి అనుగుణంగా తాగునీటి సమస్య తీర్చాలన్నదే తమ లక్ష్యమని త్వరలోనే అదినెర వేరుస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు. మేము మాటలు చెప్పే నేతలం కాదని.. ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వనివి కూడా ఇప్పటికే అనేక పనులు చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో అధికారులు,వివిధ నామినేటెడ్ పదవులు అధ్యక్షులు, మండల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయతీకి ఐఎస్ఓ గుర్తింపు

అనంతపురం రూరల్, మే 5 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ మేజర్ గ్రామ పంచాయతీకి ఐఎస్ఓ (అంతర్జాతీయ ప్రామాణిక సంస్థ)గుర్తింపు లభించి దనిఎంపీడీఓ దివాకర్ ,డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, పంచాయతీ అభివృద్ధి అధికారి హిదయాతుల్లా తెలిపారు.మంగళవారం కేరళ నుంచి వచ్చిన ఐఎస్ఓ ఆడిటర్ ప్రేమ్ చంద్ పంచాయతీకి విచ్చేయ దంతో ఆయనకు అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఎంపీడీఓ దివాకర్, పంచాయతీ ప్రత్యేకాధికారి వెంకట నాయుడు, ఇన్చార్జి పీడీఓ హిదయాతుల్లాకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. వేగంగా పౌరసేవలు అందించడం, అధికారుల్లో జవాబుదారీ తనంతది తరాలను పరిగణనలో తీసుకొని ఐఎస్ఓ ధ్రువీకరణ పత్రానికి సిఫార్సు చేశారు. ఆడిటర్ తో కలిసివచ్చిన పంచాయతీ రాజ్ కమిషనరేట్ పరిశీలకులు ఇమామ్, సాయికృష్ణ మాట్లాడారు. కేంద్రగ్రామీణాభివృద్ధి, పంచాయతీ మంత్రిత్వ శాఖ ఆదేశాలతో నాణ్యమైన సేవలు, జనాభా, పంచాయతీ ఆదాయాలను పరిగణనలోకి తీసు కొని రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పంచాయతీలకు ఐఎస్ఓ ధ్రువీకరణ పత్రాలు అంద జేసినట్లు వారు తెలిపారు. కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయతీ కి 14వ దని, జిల్లాలో మొట్ట మొదటిదని అధికారులు తెలిపారు. కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయతీకి ఐఎస్ఓ గుర్తింపు లభించ దంపై కార్యాలయ సిబ్బంది, గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కేరళ నుంచి వచ్చిన ఐఎస్ఓ ఆడిటర్ ప్రేమ్ చంద్‌తో కలసి వచ్చిన పంచాయతీరాజ్ కమిషనరేట్ పరిశీలకులు ఇమామ్, సూచనల మేరకు , అనంతపూర్ రూరల్ డిప్యూటీ ఎంపీడీఓ, పంచాయతీ సెక్రటరీ గ్రేడ్ 1 యూ హిదయతుల్లా గారిని అనుసరించి, గణేష్ డిజిటల్ అసిస్టెంట్ ఐ ఎస్ ఓ నిబంధనలు కి అనుగుణంగా కక్కలపల్లి కాలనీ పంచాయతీ ని అప్గ్రేడ్ చేశారు.ఇందులో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ మంత్రిత్వ శాఖ ఆదేశాలతో నాణ్యమైన సేవలు, జనాభా, పంచాయతీ ఆదాయాలను పరిగణనలోకి తీసు కొని రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 13 పంచాయతీలకు ఐఎస్ఓ ధ్రువీకరణ పత్రాలు అంద జేసినట్లు వారు తెలిపారు. కక్కలపల్లి పంచాయతీ 14వ దని, జిల్లాలో మొట్ట మొదటిదని అధికారులు తెలిపారు. కక్కలపల్లి పంచాయతీ ఐఎస్ఓ గుర్తింపు లభించడంపై కార్యాలయ సిబ్బంది కృషి ఉందని తెలిపారు.ఐఎస్ఓ ఆడిటర్ ప్రేమచంద్ నుంచిధ్రువీ కరణపత్రం అందుకుంటున్న కక్కలపల్లి కాలనీ పంచాయతీ అధికారులు మరియు గ్రామ సిబ్బంది, యమున ,సల్మా, కంబగిరి , షాయిద్ ఆఫ్రిది, సునీత, ముబీనా, శ్రీలక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు

గుత్తిలో ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్

- విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి - జిల్లా కలెక్టర్ ఆనంద్

విద్యార్థులకు కలెక్టర్ సూచనలు ఇస్తున్న దృశ్యం

జనాభా గణనను కలెక్టర్ తనిఖీ చేస్తున్న దృశ్యం

గుత్తి, మే 5 ప్రభాతవార్త

విద్యార్థులు పదవ తరగతి వార్షిక ఫలితాల్లో ఫెయిల్ అయ్యారని మనస్థాపానికి గురికాకుండా ఉన్నత శిక్షణతో సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉద్బోధించారు. గుత్తి కోట ప్రాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన మంగళ వారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు పలు మెళకువలను సూచించారు. రెమిడీయల్ తరగతులకు ఫెయిల్ అయిన విద్యార్థులు 100 శాతం హాజరై శిక్షణ పొంది ఉత్తీర్ణులు అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు లక్ష్య సాధనతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం కోట ప్రాంతంలోని 12వ వార్డులో జరుగుతున్న జనాభా గణన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెన్సెస్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే స్వీయ గణన పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం ఇంటింటా జరుగుతున్న సర్వేలో ప్రజలు ఎన్యుమరేటర్లకు వాస్తవమైన వివరాలను అందించి సహకరించాలని ఆయన సూచించారు. సర్వే ద్వారా సంక్షేమ పథకాలు లింక్ అవుతాయని ప్రజలు అపోహలు పడరాదని ఆయన వివరించారు. కేవలం జనాభా వివరాలు వసతులు గణాంకాలకు మాత్రమే సర్వే నిర్వహిస్తున్నామని ప్రజలు ఆందోళన పడరాదన్నారు. ఆయా కార్యక్ర మాల్లో మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ పుణ్యవతి, డిప్యూటీఈఓ లక్ష్మన్న, మండల విద్యాధికారులు రవినాయక్, మనోహర్, ప్రధానోపాధ్యాయుడు సుబహాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిఐడి విభాగానికి బదిలీపై వెళ్తున్న డిటిసి డిఎస్పీకి వీడ్కోలు

ఎస్పీ చేతుల మీదుగా సన్మానం

వీడ్కోలు సభలో మాట్లాడుతున్న ఎస్పీ జగదీష్

వీడ్కోలు సభకు హాజరైన పోలీసులు

అనంతపురం క్రైమ్ మే 5 ప్రభాతవార్త

రాష్ట్ర సి.ఐ.డి విభాగానికి బదిలీపై వెళ్తున్న అనంతపురం డిటిసి డీఎస్పీ సూర్యనారాయణరెడ్డిని జిల్లా ఎస్పీ జగదీష్ మంగళవారం డిటిసిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి తమ విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి విభాగానికి మంచి సేవలు అందించారని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా సి.ఐ.డి విభాగానికి మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ డిఎస్పి వి. శ్రీనివాసరావు, సిఐ యువరాజు, ఆర్ఐలు మధు, రాముడు, పవన్ కుమార్, పలువురు ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, ఎస్పీ టీపీసీలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకౌకుంట్లలో రెండవరోజు కొనసాగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

-ప్రతి అర్జీను పరిశీలించి సత్వరమే సమస్యలను పరిష్కరించాలి -అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

పీజీఆర్ఎస్‌లో ప్రజల సమస్యలు తెలుసుకొని అర్జీలు స్వీకరిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృశ్యాలు

ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో వరుసగా రెండవ రోజు మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజక వర్గంలోని వివిధ గ్రామాల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, నాయకులుతో మాట్లాడి వారి సమస్యలను ఓపిగ్గా విని అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్యలను విన్నవించడానికి హాజరైన ప్రజల కోసం భోజన ఏర్పాట్లు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తూ అందులో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతోందని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

ఫ్యాక్షన్ కుటుంబంలో భక్తి భావం

అందరినీ ఆకట్టుకుంటున్న భోగాతి బాల గంగమ్మ - నోటికి చెబుతున్న భక్త ప్రహల్లాద, ఇతర పుస్తకాలు ఎన్నో

భోగాతి బాల గంగమ్మ

అనంతపురం, మే 5, (ప్రభాతవార్త బ్యూరో)

ఆమె ప్రస్తానం ఫ్యాక్షన్ కుటుంబం. ఆమె భర్త గతంలో ఒక ఫ్యాక్షన్ లీడర్. ఆమె చదివింది ఎస్.ఎస్.ఎల్.సి. ఆధ్యాత్మిక ప్రసంగాల విషయంలో ఎవరు వద్ద శిక్షణ పొందలేదు. అయినా భక్త ప్రహ్లాద, గజేంద్రమోక్షం లాంటి ఎన్నో ఆధ్యాత్మిక గ్రంథాలను చూసి చదవకుండానే నోటికి ఆధ్యాత్మిక సభలు, సమావేశాల్లో చెబుతూ భక్తులతో శభాష్ అనిపించుకుంటున్నారు. భక్తి భావంతో ఎంతో బాగా చెబుతున్నారు ఎక్కడ శిక్షణ పొందారు అని నలుగురు చర్చించుకునే విధంగా ఆమె ప్రసంగాలు ఉంటున్నాయి.. ఆమె ఎవరో కాదు అనంతపురం జిల్లా ఎల్లనూరు మండలం లో ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామమైన వెన్నపూస పల్లి చెందిన మాజీ సమితి ప్రెసిడెంట్ భోగాది నారాయణరెడ్డి సతీమణి. ఆమె పేరు భోగాది బాల గంగమ్మ. ఆమె పుట్టిన ఊరు పెద్దపప్పూరు మండలం కావడంతో 1966లో యాడికి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎస్.ఎస్.ఎల్.సి చదువుకుంది. ఆమెకు ముగ్గురు కొడుకులు. ఆ కుటుంబం రాజకీయాల్లో ఉంది. ఫ్యాక్షన్ కుటుంబంగా గుర్తింపు ఉంది. అయితే ఆ కుటుంబానికి చెందిన బోగాది బాల గంగమ్మ కు భక్తి భావం ఎక్కువ. వాళ్ల స్వగ్రామం వెన్నపూస పల్లిలో చెన్నకేశవ గుడి, శివుని గుడి ఉంది. ఆగుళ్లలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగినప్పుడు బాల గంగమ్మ ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తి భావంతో వింటూ ఉండేది. మగాళ్ళేనా చదివేది మనం ఎందుకు చదవరాదు అని పలు ఆధ్యాత్మిక పుస్తకాలు తెప్పించుకొని చదవడం ప్రారంభించింది. తీరక వేళల్లో పట్టుదలతో సాధన చేసి భక్త ప్రహ్లాద, గజేంద్రమోక్షం, వామన చరిత్ర, అంబరీ సోపాఖ్యానం, రుక్మిణి కళ్యాణం లను పుస్తకాలు చూడకుండానే బాల గంగమ్మ నోటికి చెప్పడం విశేషం. ఎక్కడైనా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగినప్పుడు నిర్వాహకులు పిలిస్తే అక్కడికి వెళ్లి భక్త ప్రహ్లాద, గజేంద్ర మోక్షం ను నోటికి చెబుతుంటానని, భక్త ప్రహ్లాద చెప్పేందుకు గంటన్నర సమయం పడుతుందని, గజేంద్రమోక్షం చెప్పేందుకు గంట సమయం పడుతుందని భోగాది బాల గంగమ్మ ప్రభాత వార్త ప్రతినిధికి చెప్పారు. రుక్మిణి కళ్యాణం, వామన చరిత్ర, తదితర పుస్తకాలను కూడా సాధన చేసి నేర్చుకున్నానని, అయితే ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగినప్పుడు సభలు సమావేశాల్లో ఇంకా నోటికి చెప్పలేదని ఆమె వివరించారు. భక్త ప్రహ్లాద, గజేంద్రమోక్షం ను ఇప్పటికి ఎన్నోసార్లు ఆధ్యాత్మిక సమావేశాల్లో నోటికి చెప్పి భక్తుల అభిమానాన్ని చూరగొన్నట్లు ఆమె తెలియజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తి భావంతో, తన్మయత్వంతో పాల్గొనడం ద్వారా మనస్సు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని ఆమె వివరించారు. ఇప్పటికీ ఆధ్యాత్మిక పుస్తకాలు చదువు తుంటానని ఆమె తెలిపారు.

రోడ్లేసి మీ ఊరికి వచ్చా..!!

రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న మంత్రి

మంత్రిని గజమాలతో సన్మానిస్తున్న లోకల్ లీడర్స్.

మొదటిపేజీ తరువాయి.... అడిగారని, దానికి వైసీపీ నేతలు ఎందుకు నోరెత్తడం లేదని మంత్రి సవిత ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలుపుట్టపర్తిలో రూ.లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం నెలకొల్పనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ రాకతో వేలాది మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఇప్పటికే కియా, బెల్ వంటి పరిశ్రమలు వచ్చాయన్నారు. తాజాగా యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ రానుండడంతో, ఈ ప్రాంతం రూపు రేఖలే మారిపోనున్నాయన్నారు. శ్రీసత్య సాయి జిల్లాలో భారీ పరిశ్రమల ఏర్పాటుకు రేయింబవళ్ల కృషి చేస్తున్నారని సీఎం చంద్రబాబునాయుడిని కొనియాడారు. సోమందేపల్లి, సత్యసాయి జిల్లాల తరపున సీఎం చంద్రబాబుకు ధన్యవాదాతు తెలియజేశారు. అంతకుముందు బీటీ రోడ్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి సవితకు బూచేపల్లి వాసులు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర కార్యదర్శి నిమ్మల అంబరీష్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్య దర్శి నరేష్,నాగే నాయక్, సుబ్బా రెడ్డి, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి, సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, చింతా భాస్కర్ రెడ్డి, కన్నా రెడ్డి, మాజీ ఎంపీటీసీ గంగాధర్, నిడిమామిడప్ప, సింగిల్ బిడ్డా అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, ఉమా శంకర్, గిరిధర్ గౌడ్, మేకల జయరాం, బూచేపల్లి శ్రీనివాసులు, సాయి, జగదీష్ నాయక్, సుభహన్, రోహిత్, శ్రీశైలం శ్రీనివాసులు, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరమణ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్,జిల్లా కార్యదర్శి సురేష్,కావేరి, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాయక్, సింగిల్ విండో డైరెక్టర్లు నబీ రసూల్,పూల గంగాధర్, దేవంగం శ్రీనివాసులు, ఎంపీడీవో కమలభాయ్, తాసిల్దార్ మధు నాయక్, పసుపులేటి శ్రీనివాసులు,ఉమర్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపాల్, నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యప్రభ, ఐరావత వాహనాలపై విహరించిన శ్రీవారు

- ఉత్సవాలకు హాజరైన వేలాది మంది భక్తులు

ఐరావత వాహనోత్సవం దృశ్యం

సూర్యప్రభ వాహనోత్సవం దృశ్యం , ప్రత్యేకాలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి

ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త

పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం బహుళ చవితి మంగళవారం ఉదయం సూర్య ప్రభ, సాయంత్రం ఐరావత వాహనోత్సవాలు అంగరంగ వైభవంగా, నేత్రపర్వంగా జరిగాయి. ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, బలిహరణ, అర్చన, ఉత్సవ నిత్యహోమం, మంగళహారతి కార్యక్రమాల అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదేవి, భూదేవి సమేతుడైన నృసింహ స్వామివారి ఉత్సవమూర్తులను మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించి సూర్యప్రభ, ఐరావత వాహనాలపై కొలువుదీర్చి వైభవంగా ఉత్సవాన్ని జరిపారు. ఆయా కార్యక్రమాల్లో దేవాదాయశాఖ జిల్లా ఏసీ గంజి మల్లికార్జున ప్రసాద్, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు ఎ.ఎన్.ద్వారక నాథాచార్యులు, బాలాజీచార్, గుండురావు, ఉత్సవాల ఉభయదాతలు, ఆలయ సిబ్బంది వందలాదిగా భక్తులు హాజరయ్యారు.

అంకాలమ్మ జాతరకు హాజరైన జిల్లా ఎస్పి, కలెక్టర్


అమ్మవారి జాతరకు హాజరైన జిల్లా ఎస్పి, కలెక్టర్

గుత్తి, మే 5 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని సూరసింగనపల్లి కాలనీలో మంగళవారం జరిగిన అంకాలమ్మ జాతరకు జిల్లా ఎస్పి జగదీష్, జిల్లా కలెక్టర్ ఆనంద్ తది తరులు హాజరయ్యారు. వారి రాకను పురస్కరించుకొని దేవస్థానంలో పూజారులు ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఐపిఎస్ కృష్ణకాంత్ గృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా వారు కలిశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్, అర్బన్ సిఐ రామారావు, ఎస్ఐ సురేష్‌బాబు పాల్గొన్నారు.

గుత్తిలో జిల్లా కలెక్టర్ ఆనంద్ సుడిగాలి పర్యటన

చిరు వ్యాపారస్తులతో కలెక్టర్ మాట్లాడుతున్న దృశ్యం


కిషోర్ వికాసం కార్యక్రమంలో కలెక్టర్ హాజరైన దృశ్యం

మొదటిపేజీ తరువాయి.... పలికారు. ఖాళీ చేసిన దుకాణదారులకు ఇబ్బంది పెట్టరాదని ఆయన ఆర్టీసి అధికారులను సూచించారు. అనంతరం బస్టాండ్ ఎదురుగా ఉన్న తోపుడు బండ్లపై వ్యాపారం నిర్వహించుకునే చిరు వ్యాపారస్తులతో సంభాషించారు. తమ వ్యాపారాలు ఎలా జరుగు తున్నాయని అడిగి తెలుసుకున్నారు. వీధి వ్యాపారస్తుల అభివృద్ధికై ప్రభుత్వం అమలు చేస్తున్న రుణ సదుపాయాలు మీకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సూర్య ఘర్ యోజన పథకం మేరకు ప్రతి ఒక్కరూ రాయితీతో ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

రూఫ్ టాప్ సోలార్ ద్వారా విద్యుత్ వినియోగాన్ని బట్టి ట్రాన్స్‌కో నుండి తిరిగి ఆదాయం పొంద వచ్చు నని కలెక్టర్ వారికి వివరించారు. అనంతరం శిశు సంక్షేమ శాఖ మరియు హ్యాండ్ సంస్థ సమీక్ష ఆధ్వర్యంలో చేపట్టిన వేసవి సెలవుల కిషోరీ వికాసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రజలను చైతన్యం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. 12 రోజు లపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమాల గురించి ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబ రిచిన విద్యార్థులను సత్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నైపుణ్యాల పట్ల అవగాహన, ఆరోగ్యం, ఆర్థిక నిర్వహణ, శారీరక వ్యాయామం, మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు, విద్యా అంశాల గురించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ చెరువు కట్టపై మత్స్యకారులతో మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, ఎంఈఓ రవినాయక్, సిడిపిఓ ఎల్లమ్మ, మెడికల్ ఆఫీసర్ ఆయేషా అంజు, ఆర్టీసి అధికారులు, ఐసిడిఎస్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.